నిఖార్సయిన వార్తల నిజరూపం

# నేటిధాత్రి ®

20 YEARS ANNIVERSARY

వసంతాల అక్షరోద్యమం

TELUGU DAILY








Friday 10-05-2024 Pages :4 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | Vol: 20 Issue: 35 Rs 6.00







Chief Editor
Katta Raghavendra Rao
9063524196, 9908658888



# Political Tsunami Of Ponguleti!

Scan QR to hear and read this news in our Netidhatri

- Ponguleti will create new history
- Congress win is confirmed in Khammam
- Egotism filled Nama have no 'love' his party
- 'Nama' is appearing in only Flexies not in people
- 'BRS' came to end in Khammam
- BRS existence is in uncomfortable situation
- The 'Gulabi' lost its fragrance with the effect of Ponguleti
- Not BRS on the way to loss its existence
- BRS leaders fell in depression even before elections
- Poguleti is busy on appraising the majority
- There is Josh in the Congress followers
- Ponguleti wind will wash away 'Car'
- BRS leaders are choosing their own ways









2 లో






# Political Tsunami Of Ponguleti!

Scan QR to hear and read this news in our Netidhatri



HYDERBAD,NETIDHATHRI:

The boldness of a leader will become irresistible strength to a party, is the opinion expressed by political scholars. At current scenario we can say 'Ponguleti' is such leader. Really speaking he is nothing but a Tsunami. In general there continues challenges among political leaders belong to different parties. There is reality in what said, 'morning fight and evening friendship' among political leaders. When we observe it is essential for the democracy to flourish. Leaders belong to various parties may differ each other on the base of ideology but that shall not turn into individual enmity. A political leader may possess persistence as his characteristic nature. At the same time he must develop an attitude of loving his people. After rising to a level as leader he must be in a position to help those followers who trust him. Not only that a leader shall must have the qualities for showing righteous path to those who are following him. Instead if leader is not in position to find a way for him, he can't be in a position to show proper way for his followers. That is why to become strong leader one must always remain with the people. Here winning or losing in elections is not important, to be as efficient leader it is the essential quality that require. Generally such leaders who have required strong qualities remain in rare. 'Ponguleti' is one among such leaders. He has all qualities those require for the leaders of this generation. Ideologically he can move forward without caring of thrones in his way. In 2014 for the first time the name of Poguleti Srinivasa Reddy came into limelight when he contested the Parliament Elections as a candidate of YSRCP and won the Khammam seat. Not only had that he also succeeded in making two MLAs to win Assembly elections from YSRCP. Later when he joined BRS he had got no proper recognition in the party. Actually BRS leaders wanted him to join the party, to make him weak without giving proper position. In 2018 BRS MLA ticket was not given. Even in 2019 party had denied the Parliament ticket to him. All such actions against him not worked on strong leader Ponguleti. The negligence of BRS high command made him to rethink about his political future. After waiting for some time he joined Congress party.

## He worked hard for BRS

From the beginning he continued to loyal to party. At the same time he worked hard to strengthen more the party in the district. Unfortunately the party leaders wanted to keep him aside in politics. Finally those who wanted to make him aloof, now being distanced away from power by the people. Later Poguleti pledged to defeat every MLA candidate who will contest in the banner of TRS. After joining in Congress he relentlessly worked hard and finally got successful in making all BRS candidates to face defeat and achieved win for all Congress candidates in the district. Now under his leadership Khammam has been transformed into strong fort for Congress. Now BRS reached to its weakest position in the district. KCR who became famous as statesman also became unsuccessful in facing Ponguleti in Khammam district. KCR always tried to suppress Ponguleti political career. Now KCR himself lost the power and struggling for survival. When BRS is in down fall in the state, Pongulati became success making it to struggle for existence in the district. With the politics played by Ponguleti 'Car' lost its identity in the district. Now Nama Nageswar Rao is contesting as MP candidate for BRS party from Khammam. In previous he didn't have the history of making the party strengthen, instead he benefited a lot under the shadow of BRS. This is name he acquired in Khammam politics.

During election time Nama will generally appears in the public along with some leaders. After winning the elections he never appears among people. KCR has done a great mistake by encouraging such selfish leader instead of giving preference to Ponguleti. The mistake done by KCR now benefited to Congress. In one angle KCR attitude also benefited Ponguleti. If he got some preference and remain the party, ponguleti might have not got this much of reputation. Not only that now he emergence as strong leader established in politics. Now he has total control on district politics and also remains in second position in State Cabinet. With the effect of Ponguleti now Nama is not in a position to move for campaign. Even people belong to his own community are now questioning about his indifferent attitude. Previously he continued in Telugudesam party. Recently when he wants to enter the Telugudesam office, party workers denied his entry and forced him to go back. Now BRS is not in a position to retain its position.

## The win of Congress confirmed

Playing politics against Ponguleti is not much easy. Now he is in busy to bring thumping majority to Congress in the district. The ongoing discussions among people in the district concentrating on how much majority will Congress get? But not on the tight fight. Now there is no prominent leader remain for BRS in the district. Almost all leaders followed Ponguleti and joined in Congress. After Parliament elections it is saying that the remaining BRS leaders will also join Congress. Ponguleti remain best example for how the persistence of a strong leader will change the future of a party? BRS in the district not only lost a strong leader but also its existence. In the case of Congress, when it was struggling for existence, Ponguleti efforts turned it into not only strong in the district but also with the efforts of Revanth Reddy it successfully took the power in the state. Raghuram Reddy who has been contesting from Khammam as Congress candidate is now strong enough to contest against BRS. His family has long history in Warangal district politics. In later period politi cally some gap came after his father Ramasahayam Bhuvanasundar Reddy. Now Ponguleti is standing in support of Raghuram Reddy which fetches him in the form of victory like cake walk.Now Khammam people are fully supporting Ponguleti, he who stood in support of Ramasahayam Raghur am Reddy. In this scenario, the victo ry of Congress will definitely remain as an historical event. In this back ground BRS already lost its hopes. There prevail festive mood already in the Ponguleti camp. There is no question of tension and no need of eagerness on result because Congr ess is going to win and Ponguleti is leading it towards victory.

# నేటిధాత్రి ®

నిష్పక్షపాతమైన వార్తల నిజరూపం

20 YEARS ANNIVERSARY వసంతాల అక్షరోద్యమం

TELUGU DAILY

శుక్రవారం 10-05-2024 పేజీలు : 4 CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES సంపుటి : 20 సంచిక : 35 రూ॥ 6.00











చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేంద్రరావు
9063524196, 9908658888






# "పొంగులేటి" పొలిటికల్ సునామీ

## సరికొత్త చరిత్రకు "పొంగులేటి" "శ్రీకారం".

## ఖమ్మం లో కాంగ్రెస్ గెలుపు ఖాయం.!

## నామా అహంకారం! పార్టీపై లేని మమకారం!!

## ఫ్లెక్సీ ల మీద తప్ప ప్రజల్లో వుండని "నామా"!

## మెజారిటీ మీదనే "పొంగులేటి" అంచనాలు!





- ఖమ్మంలో "బీఆర్ఎస్" ఖతం!
- త్రిశంకు స్వర్గంలో గులాబీ ఉనికి.
- పొంగులేటి ధాటికి ఎప్పుడో ఎండిపోయిన గు "లాబీ"!
- పొంగులేటి వల్ల ఇప్పటికే కారు అడ్రస్ గల్లంతయింది.
- ఎన్నికలకు ముందే చేతులెత్తేసిన "బీఆర్ఎస్" నాయకులు.!
- జోరు జోరుగా కాంగ్రెస్ హుషారు.
- పొంగులేటి గాలిలో కొట్టుకుపోనున్న కారు.
- తలో దిక్కుగా "బీఆర్ఎస్" జిల్లా "పెద్దలు"!

హైదరాబాద్,నేటిధాత్రి:

ఒక నాయకుడి ధైర్యం పార్టీకి వెయ్యేనుగులు బలం కావాలని రాజకీయ పండితులన్నారు. అలాంటి నాయకుల్లో మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ఒకరు. ఈ తరం రాజకీయాల్లో ఉత్తుంగ తరంగం లాంటి నాయకుడు శ్రీనివాస్‌రెడ్డి. అంతే కాదు శ్రీనివాస్ రెడ్డిని రాజకీయ సునామీ అని చెప్పడంలో సందేహంలేదు. ఎందుకంటే సహజంగా రాజకీయాల్లో సవాళ్లు, ప్రతి సవాళ్లు అనేవి ఉత్తుత్తి మాటలనుకుం టారు. మార్నింగ్ ఫైట్, ఈవినంగ్ టాక్ అనుకుంటారు. పొద్దున లేస్తే ఒకరినొకరు తిట్టుకునే నాయకులు, ఏకాంతంగా వున్నప్పుడు ఫోన్లలో సంభాషించుకుంటారని అనడం సహజంగా వింటుంటాం. అయితే ఇది మంచి సంప్రదాయమే.. నాయకులు ఎప్పుడూ సిద్ధాంతాలపై విభేదాలుండాలే గాని, రాజకీయ వైరుధ్యాలుండాలే, వ్యక్తిగత వైషమ్యాలుండకూడదు. కాని నాయకులకు పట్టుదల వుండాలి. ప్రజలను ప్రేమించే గుణం వుండాలి. నాయకుడిగా ఎదిగి తనను నమ్ముకున్నవారికి న్యాయం జరిగేందుకు కృషి చేయాలి. తన వెంట నడిచేవారికి దారి చూపేలా వుండాలి. తనకే దారి లేనప్పుడు ఆ నాయకుడి వెంట నడిచేందుకు ఎవరూ ముందుకు రారు. అందుకే నాయకుడు ఎప్పుడూ ప్రజల్లో వుండాలి. రాజకీయాల్లో బలంగా వుండాలి. అలా తాను పదవిలో వున్నా, లేకున్నా బలమైన నాయకుడిగా పేరున్న నాయకులు చాలా అరుదు. ఆ ఉత్తమ లక్షణాలున్న ఈ తరం నాయకుల్లో శ్రీనివాస్ రెడ్డి ముందు వరుసలో వుంటారు. సిద్ధాంతాలకు కట్టుబడి పనిచేస్తారు. తాను నమ్మిన సిద్ధాంతం కోసం ఎంత దూరమైనా వెళ్తారు. ఎంతటి త్యాగాలైనా చేస్తారు. ఎందుకంటే మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి 2014

4 లో



మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి,చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి




# "పొంగులేటి" పొలిటికల్ సునామీ





- నామా అహంకారం! పార్టీపై లేని మమకారం!!
- ఫ్లెక్సీ ల మీద తప్ప ప్రజల్లో వుండని "నామా"!
- ఖమ్మంలో "బీఆర్ఎస్" ఖతం!
- త్రిశంకు స్వర్గంలో గులాబీ ఉనికి.
- పొంగులేటి ధాటికి ఎప్పుడో ఎండిపోయిన గు "లాబీ"!
- పొంగులేటి వల్ల ఇప్పటికే కారు అడ్రస్ గల్లంతయింది.
- ఎన్నికలకు ముందే చేతులెత్తేసిన "బీఆర్ఎస్" నాయకులు.!
- మెజారిటీ మీదనే "పొంగులేటి" అంచనాలు!
- జోరు జోరుగా కాంగ్రెస్ హుషారు.
- పొంగులేటి గాలిలో కొట్టుకుపోనున్న కారు.
- తలో దిక్కుగా "బీఆర్ఎస్" జిల్లా "పెద్దలు"!

హైదరాబాద్,నేటిధాత్రి: ఒక నాయకుడి ధైర్యం పార్టీకి వెయ్యేనుగులు బలం కావాలని రాజకీయ పండితులన్నారు. అలాంటి నాయకుల్లో మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ఒకరు. ఈ తరం రాజకీయాల్లో ఉత్తుంగ తరంగం లాంటి నాయకుడు శ్రీనివాస్‌రెడ్డి. అంతే కాదు శ్రీనివాస్ రెడ్డిని రాజకీయ సునామీ అని చెప్పడంలో సందేహంలేదు. ఎందుకంటే సహజంగా రాజకీయాల్లో సవాళ్లు, ప్రతి సవాళ్లు అనేవి ఉత్తుత్తి మాటలనుకుంటారు. మార్నింగ్ ఫైట్, ఈవినంగ్ టాక్ అనుకుంటారు. పొద్దున లేస్తే ఒకరినొకరు తిట్టుకునే నాయకులు, ఏకాంతంగా వున్నప్పుడు ఫోన్లలో సంభాషించుకుంటారని అనడం సహజంగా వింటుంటాం. అయితే ఇది మంచి సంప్రదాయమే..నాయకులు ఎప్పుడూ సిద్ధాంతాలపై విభేదాలుండాలే గాని, రాజకీయ వైరుధ్యాలుండాలే, వ్యక్తిగత వైషమ్యాలుండకూడదు. కాని నాయకులకు పట్టుదల వుండాలి. ప్రజలను ప్రేమించే గుణం వుండాలి. నాయకుడిగా ఎదిగి తనను నమ్ముకున్నవారికి న్యాయం జరిగేందుకు కృషి చేయాలి. తన వెంట నడిచేవారికి దారి చూపేలా వుండాలి. తనకే దారి లేనప్పుడు ఆ నాయకుడి వెంట నడిచేందుకు ఎవరూ ముందుకు రారు. అందుకే నాయకుడు ఎప్పుడూ ప్రజల్లో వుండాలి. రాజకీయాల్లో బలంగా వుండాలి. అలా తాను పదవిలో వున్నా, లేకున్నా బలమైన నాయకుడిగా పేరున్న నాయకులు చాలా అరుదు. ఆ ఉత్తమ లక్షణాలున్న ఈ తరం నాయకుల్లో శ్రీనివాస్ రెడ్డి ముందు వరుసలో వుంటారు. సిద్ధాంతాలకు కట్టబడి పనిచేస్తారు. తాను నమ్మిన సిద్ధాంతం కోసం ఎంత దూరమైనా వెళ్తారు. ఎంతటి త్యాగాలైనా చేస్తారు. ఎందుకంటే మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి 2014 తెలంగాణ ఎన్నికల్లో ఒక్కసారిగా వినిపించిన పేరు. తెలంగాణ వచ్చిన తర్వాత వైసిపి నుంచి ఎంపిగా ఎన్నికవ్వడమే కాకుండా, ఇద్దరు ఎమ్మెల్యేలను కూడా గెలిపించాడు. అలాంటి బలమైన నాయకుడు బిఆర్ఎస్ లో చేరితే ఆయనకు మరింత సముచిత స్థానం అందితే ఎంతో బాగుండేది. అలాంటి బలమైన నాయకుడిని బలహీనపర్చాలన్న ఉద్దేశ్యంతో బిఆర్ఎస్‌లో చేర్చుకొని, కర్ణుని కవచ కుండాలు లాగేసుకున్నట్లు చేద్దామనుకున్నారు. కాని శ్రీనివాస్ రెడ్డి బలం మరింత పెరిగిందే తప్ప తగ్గలేదు. 2018 బిఆర్ఎస్ ఎమ్మెల్యే టికెట్ ఇవ్వలేదు. 2019 పార్లమెంటు ఎన్నికల్లో లోక్‌సభ సీటివ్వలేదు.

## బీఆర్ఎస్ కోసం ఆయన ఎంతో శ్రమించారు.

ఆ పార్టీకి విధేయుడుగా వున్నారు. కాని రాను రాను ఆయనను దూరం పెట్టి, ఏకంగా రాజకీయాలకే దూరం చేయాలని కుట్రపన్నారు. తానొకటి తలిస్తే దైవం మరొకటి తల్చిందని, పొంగులేటిని దూరం పెట్టాలనుకున్నవారే పవర్‌కు దూరమయ్యారు. ఒక్క బిఆర్ఎస్ అభ్యర్థిని గెలవనివ్వనని, ఒక్క బిఆర్ఎస్ ఎమ్మెల్యేను కూడా అసెంబ్లీ గేటు తాకనివ్వని పొ ంగులేటి చేసిన శపథం నెరవేర్చారు. ఇలాంటి నాయకులు ఇటీవల కాలంలో అరుదు. అన్నట్లుగానే ఖమ్మం జిల్లాను కాంగ్రెస్‌కు కంచు కోట చేశారు. బిఆర్ఎస్‌కు ఉనికి లేకుండా చేశారు. బిఆర్ఎస్ అన్న పదం ఖమ్మంలో వినపడకుండా చేశారు. ఇప్పుడు అసలు బి ఆర్ఎస్ కండువా కూడా ఎక్కడ కనిపించకుండా రాజకీయ చదరంగంలో తన ఎత్తుల చాణక్యాన్ని చూపించారు. తెలంగాణ రాజకీయాల్లో అపర చాణక్యుడు అన్న పేరున్న కేసిఆర్‌కు మూడు చెరువుల నీళ్లు తాగించాడు. తన రాజకీయ జీవితాన్ని చిదిమేయాలనుకున్న కేసిఆర్‌కు పవర్ లేకుండా చేశాడు. తెలంగాణ సమజం ఊహించని దాన్ని నిజం చేసి చూపించాడు. దటీజ్ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అనిపించుకున్నాడు. తెలంగాణలో అక్కడక్కడ వాడిపోయిన దశలో వున్న గులాబీని ఖమ్మం జిల్లాలో ఏకంగా ఎండిపోయేలా చేసిన ఘనత పొంగులేటిది. ఆ పార్టీని త్రిశంకు స్వర్గంలో పెట్టి, దిక్కు దివాణం లేకుండా చేశాడు. భవిష్యత్తులో ప్రజలకు బిఆర్ఎస్ గుర్తుకు రాకుండా చూసుకుంటున్నాడు. పొంగులేటి రాజకీయం వల్ల ఇప్పటికే ఖమ్మంలో కారు డొక్కుడొక్కయిపోయింది. పూర్తిగా ఎన్నికల్లోపోటీలో లేకుంటే భవిష్యత్తు మనుగడ కష్టమౌతుందన్న ఆలోచనతో బిఆర్ఎస్ ఖమ్మంలో పోటీ చేస్తుందే తప్ప, డిపాజిట్ కూడా కష్టమే. ఎందుకంటే బిఆర్ఎస్ అభ్యర్థి నామా నాగేశ్వరరావు గతంలో ఎంపిగా పలుమార్లు పని చేశారు. చెట్టు పేరు చెప్పు రాజకీయాలు చేయడం తప్ప నామా ఖమ్మానికి చేసిందేమీ లేదు.

## ఎన్నికల సమయంలో నలుగురు నాయకులతో తప్ప, గెలిచిన తర్వాత నామా ముఖం ప్రజలు ఎప్పుడూ చూసేది వుండదు.

ఆయన ప్రజల వద్దకు వచ్చేది వుండదు. అని అంటుంటారు. నామా నాగేశ్వరరావును చూడాలంటే ఫ్లెక్సీలతో తప్ప, ఎక్కడా కనిపించే అవకాశం వుండదని చెబుతుంటారు. అలాంటి నాయకుడిని పక్కన పెట్టుకొని పది మందిని గెలిపించుకునే సత్తా వున్న పొంగులేటిని పక్కన పెట్టి కేసిఆర్ పెద్ద పొరపాటు చేశాడు. కేసిఆర్ చేసి పొరపాటు కాంగ్రెస్‌కు కలిసి వచ్చింది. పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఎంత బలమైన నాయకుడో సమాజానికి తెలిసింది. ఒక రకంగా ఆ పరిణామం పొంగులేటికి మంచే చేసిందని చొప్పొచ్చు. బిఆర్ఎస్‌లో కొంచెం ప్రాదాన్యత వున్నా, అక్కడే వుంటే గుంపులో గోవిందయ్యలా పొంగులేటిరాజకీయం వుండేది. కాని ఇప్పుడు శాసించే రాజకీయం చేస్తున్నారు. తన కనుసన్నల్లో జిల్లా రాజకీయాలను శాసిస్తున్నారు. రాష్ట్ర రాజకీయాల్లో తనదైన పాత్ర పోషిస్తున్నారు. క్యాబినేట్‌లో నెంబర్ 2గా వెలుగొందుతున్నారు. పొంగులేటి దెబ్బకు బిఆర్ఎస్ పార్టీ ఖమ్మంలో కనీసం ప్రచారం చేసుకునేందుకు కూడా వీలులేకుండా పోయింది. ప్రజలు ఎక్కడికక్కడ నామాను నిలదీస్తున్నారు. ఆఖరుకు నామా సామాజిక వర్గం కూడా వెలివేసినంత పనిచేస్తోంది. గతంలో తెలుగుదేశంలో పనిచేసిన నామా ఇటీవల తెలుగు తమ్ముళ్లను కలవాలని వెళ్తే కనీసం కార్యాలయం మెట్లు కూడా ఎక్కనివ్వకుండా తరిమేశారు. ఇలా ఖమ్మంలో బిఆర్ఎస్ పరిస్థితి ముందు నుయ్యి, వెనక గొయ్యిలా తయారైంది.

## ఖమ్మంలో కాంగ్రెస్ గెలుపు ఎప్పుడో ఖాయమైంది.

పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ముందు రాజకీయం చేయడం అంటే ఇతర పార్టీలకు మాటలు కాదు. ఆయన ముందు నిలబడి రాజకీయం చేయడం అంటే అంత ఆశామాషీ కాదు. ఖమ్మంలో కాంగ్రెస్‌కు రికార్డు మెజార్టీ సాధించి తన సత్తా ఏమిటో మరోసారి చూపించే ప్రయత్నం చేస్తున్నారు. కారుకు దిక్కులేకుండా చేస్తున్నారు. ఇప్పటికే ఖమ్మంలో బిఆర్ఎస్‌ను పూర్తిగా ఖాళీచేశారు. ఏదో పిడికెడు నాయకులు తప్ప, బిఆర్ఎస్‌లో ఎవరూ లేరు. అంతా పొంగులేటి వెంట ఆనాడే వచ్చారు. ఇంకా మిగిలిన వారు కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే చేరిపోయారు. పార్లమెంటు ఎన్నికలైపోయిన తర్వాత బిఆర్ఎస్‌లో వున్న నాయకులు కూడా కాంగ్రెస్ కండువాలు కప్పుకునేందుకు రెడీగా వున్నారనే తెలుస్తోంది. ఒక నాయకుడి పట్టుదల రాజకీయాలను ఎలా శాసిస్తోందో శ్రీనివాస్‌రెడ్డిని చూస్తే అర్థమౌతుంది. ఖమ్మం నుంచి పోటీ చేస్తున్న అభ్యర్థి రఘురాం రెడ్డి కూడా బలమైన నాయకుడే. వారి మూలాలు కూడా ఖమ్మంలోనే వున్నాయి. పైగా వారి కుటుంబం వరంగల్ జల్లా రాజకీయాలను శాసించిందే కావడం గమనార్హం. అయితే రాజకీయంగా కొంత గ్యాప్ వచ్చినా, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి బలమైన నాయకుడుగా వుండడం కూడా రఘురాంరెడ్డికి కలిసివచ్చింది.ఆయన గెలుపు నల్లేరు మీద నడకే అవుతుంది. తెలంగాణలోనే ఖమ్మం నుంచి రికార్డు మెజార్టీతో రఘురాంరెడ్డిని గెలిపించాలని పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఎంతో పట్టుదలతో వున్నారు. ఖమ్మంలో ప్రజలంతా పొంగులేటి నాయకత్వం బలపరుస్తున్నారు. పొంగులేటి రఘురాంరెడ్డికి తోడుగా వున్నారు. ఇలాంటి సందర్భంలో విజయం కూడా మామూలుగా వుండదు. ఒక చరిత్రను సృష్టించేలా వుంటుందని లెక్కలేసుకుంటున్నారు. ఎందుకంటే ప్రత్యర్థుల రాజకీయ లెక్కలు తేల్చడంలో పొంగులేటిని మంచిన వారు లేరు. అందుకే ఖమ్మంలో డిపాజిట్ మీద కూడా బిఆర్ఎస్ ఎప్పుడో ఆశలు వదిలేసుకున్నది. పొంగులేటి శిబిరంలో ఎప్పుడో పండుగ వాతావరణం నెలకొన్నది. ఎన్నికలు కావడమే తరువాయి. ఫలితాలపై ఉత్కంఠ అవసరం లేదు. రిజల్ట్ ఎప్పుడొస్తుందా?అన్న తొందరేమీ లేదు. ఎందుకంటే గెలిచేది కాంగ్రెస్సే...గెలిపించేంది పొంగులేటే...!

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి,చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి



**Printed, Published & owned by Katta Raghavender Rao,** Printed at S.V. Offset Printers, H.No. 7-1-133/3, Opp.New Bus Stand, Laxmipuram,Hanamkonda, Warangal Urban-506001. Telangana State. & Published from, H.No 7-1-133/3. Opp New Bus Stand, Laxmipuram, Hanamkonda, Warangal Urban-506001. Telangana State.
**Editor : Katta Raghavender Rao, RNI No. AP TEL 2005/15537. E-mail :** netidhatrisv@gmail.com Cell : 9908658888, 8297779999